పరీక్షా కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు గ్రూప్ 1-సర్వీసులకు సంబంధించి స్థానిక పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరులా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్‌లో పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ఏపీపీఎస్సీ సభ్యులు జి.వి.సుధాకర్ రెడ్డితో కలసి మంగళవారం పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులపై చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు 692 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 533 మంది హాజరయ్యారని వివరించారు. పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.రాధికకు సూచించారు. ఏపీపీఎస్సీ నుండి పరీక్షా నిర్వహకులు అసిస్టెంట్ సెక్రటరీ వెంకటలక్ష్మి, సెక్షన్ అధికారులు రమణ, గిరిజ, పరీక్షల సమన్వయ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మహబూబ్ బాషా, తహశీల్దార్ సాంబశివరావు హాజరయ్యారు.

11న కాపుల ఆత్మీయ సమావేశం



విశాలాంధ్ర-మంగళగిరి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి చేగొండి హరి రామ జోగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో ఈ నెల 11న మంగళగిరి జనసేన నియోజకవర్గ కార్యాలయంలో కాపుల ఆత్మీయ సమావేశం జరుగుతుందని కాపు సంక్షేమ సేన మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు తిరుమలశెట్టి కొండలరావు తెలిపారు. కాపులకు రాజ్యాధికారం, రిజర్వేషన్ సాధన కోసం ఏర్పాటు చేసిందే ఈ కాపు సంక్షేమ సేన అని, జనాభాలో 28 శాతం ఉన్నప్పటికి ఈ రోజుకి రాజ్యాధికారం పొందలేకపోయామని, ఇప్పుడేనా ఆ దిశగా కాపులు ఆలోచించాలని దాసరి శివ నాగేంద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నేతలు దాసరి వెంకటేశ్వరరావు, బాణాల నాగేశ్వరరావు, బళ్ళ ఉమామహేశ్వర రావు, కాపరౌతు సుందరయ్య పాల్గొన్నారు.

రేపటి నుంచి అందుబాటులోకి ఈ-ఆటోలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ ఈ-ఆటోలను ముఖ్యమంత్రి గురువారం ప్రారంభించనున్నారని రాష్ట్ర పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరి వై.శ్రీలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటి చెత్తను తడిపొడిగా వేరుగా సేకరణ చేయడానికి 516 ఈ-ఆటోలను ప్రభుత్వం అందించిందని, ఈ-ఆటోలను ముఖ్యమంత్రి గురువారం ఉదయం 9 గంటలకు తమ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభిస్తారని తెలిపారు. శుక్రవారం నుండి ఆయా నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల వార్డ్ సచివాలయాల వారిగా ఈ-ఆటోలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా మెరుగైన ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేయడానికి అవకాశం కల్గుతుందన్నారు.

పాడి రైతు కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర-మేడికొండూరు: భీమినేనివారిపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పాడి మహిళా రైతు ముప్పాళ్ళ శివకుమారి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సంఘం డైరీ శాఖ రెంటపాళ్ల బిఎంసి మేనేజర్ గోపి, సూపర్వైజర్ ఎం నవీన్ చేతుల మీదుగా డివిసి అభయ స్కీం కింద రూ.60 వేలు శివకుమారి కుమారుడు రాజేంద్రప్రసాద్‌కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ గోపి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే సంగం డైరీ ధ్యేయంగా పనిచేస్తుందని రైతులకు తెలియజేశారు. గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు గంగా శ్రీనివాసరావు, సొసైటీ సెక్రటరీ దండ కోటేశ్వరరావు, టెస్టర్ కేతినేని శివయ్య, ఇతర సిబ్బంది పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

సుఖవాసి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల నడుమ భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రాడీపేటలోని నిర్మల్ హృదయ్‌లో అనాధలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసారు. తరలివచ్చిన నాయకులు సుఖవాసికి శుభాకాంక్షలు తెలియచేసి రాబోయే కాలంలో మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, జిల్లా తెలుగుయవత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ, కనపర్తి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, మానం పద్మశ్రీ, ముత్తినేని రాజేష్, కొల్లి అనిల్, చింతకాయల రామారావు, పెద్ది విక్రమ్, పొదిల వాసు, నందిపాటి హేమంత్, మేళం సైదయ్య, మల్లె విజయ, నేపక పద్మ, సింగంశెట్టి వీరయ్య, వజ్జా రామకృష్ణ, యాకోబు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు బకింగ్ కెనాల్‌కు నీరు విడుదల

విశాలాంధ్ర-తాడేపల్లి: బకింగ్ కెనాల్‌కు సాగునీరు విడుదల చేస్తున్నట్లు ఇ.ఇ.మల్లికార్జునరావు తెలియజేశారు. బుధవారం ఉదయం 8 గంటలకు సాగునీరు విడుదల చేసేందుకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తదితరులు హాజరుకానున్నారని, ఖరీఫ్ సాగుకోసం, తాగునీటి కోసం చెరువులు నింపేందుకు ఈ నీటిని వదులుతున్నట్లు తెలిపారు.

ప్రమాదకరంగా రాజకీయాలు

విశాలాంధ్రబ్యూరో-గుంటూరు : నేడు దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని సీపీఐ కార్య దర్శి కె.రామకృష్ణ అన్నారు. మతాన్ని రెచ్చగొట్టే పద్ధతుల్లో నేడు రాజకీయాలు నడుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాదాన్ని రెచ్చ గొట్టి ఓట్లు పొందాలని చూస్తున్నారని అన్నారు. సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అధ్యక్షతన జిల్లా స్థాయి రెండు రోజుల వర్క్‌షాప్ గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని వీఎస్‌కే హాలులో మంగళవారం ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన రామకృష్ణ 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-సీపీఐ వైఖరి' అనే అంశంపై ప్రసంగించారు. దేశ, రాష్ట్ర రాజకీయాలు వేగంగా మార్పు సంతరించుకుంటున్నాయని అన్నారు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీతో సహా 15 మంది కేంద్ర మంత్రులు పాల్గొన్నారని, అయితే అక్కడ జరిగిన రోడ్ షోలో రాష్ట్రాభివృద్ధి, రాష్ట్రానికి చేసిన మంచిని గురించి ప్రసంగించకుండా హిందుత్వాన్ని రెచ్చగొట్టే పద్ధతులో మాట్లాడారని విమర్శించారు. సాక్షాత్తు ప్రధాని హోదాలో ఉన్న వ్యక్తి కేరళ స్టోరీ చిత్రాన్ని చూసి ఓటు వేయండని అడగటం సిగ్గుచేటన్నారు. చైతన్యవంతులైన కర్ణాటక ప్రజలు కేరళ స్టోరి చూడకుండా మోదీకి కర్ణాటక సినిమా చూపారని ఎద్దేవా చేశారు. మోదీ 9 ఏళ్ళ పాలనలో దేశం ముందుకు దూసుకుపోతుందని ఊదరగొడుతున్న బీజేపీ నేతలు ఏ రంగంలో దూసుకువెళ్ళుతుందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రపంచంలో అత్యధిక కఠిక దరిద్రులు ఉన్న దేశంగా భారత్‌ను నిలిపారని, 2014 నాటికి రూ.47 లక్షల కోట్లు ఉన్న దేశ అప్పును ఈ 9 ఏళ్ళ పాలనలో రూ.153 లక్షల కోట్లకు చేర్చారని మండిపడ్డారు. ధరలు పెరి గిపోయాయని.. పేదరికం పెరిగిపోయిందని... ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో నిరుద్యోగం

పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థ పార్టీలు, నాయకులపై సీబీఐ, ఈడీ వంటి వ్యవస్థలను బీజేపీ ప్రభుత్వం ప్రయోగిస్తూ వాటిని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ప్రధాన అజెండాగా 22 రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వస్తున్నాయని వెల్లడించారు. అదేవిధంగా జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందని, అప్పు చేస్తే తప్పా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి చేరుకుందని అన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, ఇరిగేషన్, ఐటీ రంగాలలో అభివృద్ధి జాడ కనిపించడం లేదని, రాష్ట్రాభివృద్ధికి అవసరమైన హోదా ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణ ముందుకు దూసుకుపోతుంటే ఆంధ్రప్రదేశ్ మాత్రం అధోగతి పాలైందని అన్నారు. ఈ నేపథ్యంలో మోదీ, జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాల విధానాలపై గట్టి వైఖరితో సీపీఐ ముందుకు పోతుందన్నారు. కలిసి వచ్చే అన్ని పార్టీలను కలుపుకుని ఉద్యమాలను పెంచాలని, దీనికోసం సీపీఐని మరింత

వర్క్‌షాప్‌లో రామకృష్ణ వెల్లడి

బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. 'కులం-వర్గం-వర్గపోరాటాలు-సామాజిక న్యాయం' అనే అంశంపై సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ ప్రసంగించారు. స్వాతంత్రోద్యమ కాలంలో మతం... దాని ప్రభావం... ఆనాడు చోటుచేసుకున్న పరిణామాల గురించి కూలంకుషంగా వివరించారు. ఆనాడు ప్రారంభమైన మత ఉన్మాద జ్వాలలు మధ్యలో కొంత శాంతించినప్పటికి నేడు మళ్ళీ రగులుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మతోన్మాదులకు కార్పొరేట్ శక్తులు జత కలిసి మతోన్మాద వ్యాప్తికి దోహదం చేస్తు న్నాయని, దేశ సంపదను దోచుకుంటున్నాయని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో సీబీఐ, ఈడీ, మిలటరీ, పోలీసు వ్యవస్థలు పనిచేస్తూ.... దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకుని లౌకిక, ప్రజాస్వామ్య దేశాన్ని ఎటు తీసుకువెళ్ళుతున్నారో అర్థం కావడం లేదన్నారు. కులం, మతం, ఆర్థిక దోపిడి లేని నూతన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న కమ్యూనిస్టులు దేశాన్ని లౌకిక దేశంగా ఉంచడానికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం జరిగిన సెషన్‌లో 'రాజకీయ అర్థశాస్త్రం మూల సూత్రాలు' అనే అంశంపై ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి ప్రసంగించారు. ఈ సమావేశంలో సీపీఐ గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు కోట మాల్యాద్రి, చిన్ని తిరుపతయ్య, పార్టీ జిల్లా, నియోజకవర్గ సమితి సభ్యులు, గ్రామ కార్యదర్శులు, ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజ సేవలో 'ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్': చలసాని

విశాలాంధ్ర-మంగళగిరి : లాభాల కోసం కాకుండా సమాజం కోసం సామాన్య ప్రజల కోసం ఏర్పాటైన బ్యాంకు ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అని చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. మంగళవారం మంగళగిరి పట్టణంలోని నన్నపనేని కళ్యాణమండపంలో జరిగిన ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ మంగళగిరి బ్రాంచ్ సభ్యుల మహాసభకు ముందుగా పొట్లూరి వెంకట రమణారావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సైతం బ్యాంకు సేవలను అందించాలనే ఉద్దేశంతో సభ్యులే ఈ బ్యాంకుకు యజమానులుగా ఉన్నారన్నారు. దేశ చరిత్రలో 1514 సహకార బ్యాంకులు ఉన్నాయని వాటిల్లో మెరుగైన సేవలందిస్తూ మన్ననలను పొందుతూ నేటికీ 4వ స్థానంలో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ నిలిచిందన్నారు. ఈ బ్యాంకు స్థాపించి 107 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుందని, రూ.500 కోట్ల సొంత నిధులతో, 14 సొంత భవనాలతో విరాజిల్లుతూ బ్యాంక్ పాలకవర్గం సహకారం ఒక జీవన విధానంగా నమ్ముతూ ఒకరి కోసం అందరూ-అందరి కోసం ప్రతిఒక్కరూ అనే సహకార సూత్రాన్ని చిత్తశుద్ధిగా నమ్మి ఈ బ్యాంకు కృషి చేస్తుందని అన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా విధివిధానాలను రూపొందించుకుంటూ బ్యాంకు సభ్యులకు ఎంతో నమ్మకంతో విశిష్ట సేవలను అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నదని కొనియాడారు. బ్యాంక్ సభ్యులకు ప్రతి ఏటా లాభాలు, మిగులు ఆ సభ్యులకే డివిడెంట్ రూపంలో చెల్లిస్తున్న బ్యాంకు ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అని, అదేవిధంగా గత ఏడాది రూ.66 కోట్లు, ఈ ఏడాది రూ.73 కోట్లు, లాభాలు బ్యాంకు ఆర్జించిందని ఈ మొత్తాన్ని పాలకవర్గం నిర్ణయించి సభ్యులకు డివిడెండ్ రూపంలో చెల్లిస్తుందన్నారు. అతి తక్కువ కేవలం 63 పైసలు వడ్డీతో బంగారు ఆభరణాలపై రుణాలు ఇచ్చే బ్యాంకు ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అని అన్నారు. బ్యాంక్ సిబ్బంది సేవలను అందించడంతోపాటు ఉత్పాదకతలో కూడా బ్యాంకు ముందంజలో ఉందని చెప్పారు. బ్యాంకు సిబ్బంది ప్రజలతో మమేకమవుతూ పనిచేయాలని చైర్మన్ చలసాని కోరారు. మంగళగిరి పట్టణానికి చెందిన బత్తూరి మోహనరావు, సాంబశివరావు లను బ్యాంక్ కన్సల్టేషన్ కమిటీ మెంబర్లుగా ఎన్నుకు న్నారు. ఈ మహాసభలో విజయవాడ జోనల్ మేనేజర్ సిహెచ్‌వీఆర్ సుబ్రమణ్యం, మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ కేవీబీ ఫణి ప్రసాద్, బ్రాంచ్ ఇంచార్జ్ డైరెక్టర్లు చిన్నం కోటేశ్వరరావు, బ్రాంచ్ పరిధిలోని సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ జేఏసీ పోరాట ఫలితంగానే సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-గుంటూరు : ఏపీజేఏసీ అమరావతి చేపట్టిన సుదీర్ఘ ఉద్యమ ఫలితం కారణంగానే... సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న ఉద్యోగుల అనేక ఆర్థిక/అర్థికేతర సమస్యల పరిష్కారం లభించిందని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఇది ఏపీజేఏసీ అమరావతి పోరాట ఉద్యమ విజయమని ఆయన అన్నారు. గుంటూరు రెవిన్యూ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటికీ 90 రోజులుగా రాష్ట్రంలోని ఉద్యో గుల సంపూర్ణ సహకారంతో సుదీర్ఘంగా మూడు దశలుగా ఉద్యమం చేస్తున్నామని, ప్రభుత్వం ప్రతి దశలో స్పందిస్తూ వివిధ శాఖలలోని అనేక సమస్యలతోపాటు ప్రభుత్వం వాడుకున్న వేల కోట్ల బకాయిలను చెల్లించడం, వేల సంఖ్యలో కారుణ్య నియామకాలు, కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్స్‌లో 16 శాతం హెచ్‌ఆర్‌ఏ, పోలీసులకు టీఏలు, సరెండర్ లీవులు సాధించుకున్నామన్నారు. ఈ నెల 1న సీఎస్ ఆధ్వర్యంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర నాయకులతో జరిగిన చర్చల్లో అనేక శాఖాపరమైన డిమాండ్లపై సీఎస్ చొరవతో కొన్ని అక్కడికక్కడే పరిష్కారం కాగా, మరికొన్ని అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. అయితే సోమవారం జాయింటు స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాలతో జరిగిన మంత్రి వర్గ ఉపసంఘం భేటీలో సుదీర్ఘంగా చర్చించిన మీదట, ప్రధానమైన ఆర్థిక పరమైన అంశాలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై సానుకూల నిర్ణయాలు తీసుకుందన్నారు. అందులో ప్రధానంగా.... 2018 జులై 1, 2019 జనవరి 1 రెండు డీఏలు, అరియర్స్‌కు సంబందించిన డబ్బులు, సరెండర్ లీవులు డబ్బులతో కలిపి 2023 సెప్టెంబర్ లోపు చెల్లిస్తామని తెలిపారన్నారు. అలాగే మరో రెండు డీఏలు(1-7-2019, 1-7-2021) కలిపి పీఆర్సీ, అరియర్స్ అన్నీ కలిపి గతంలో రిటైర్డ్‌మెంటు తర్వాత ఇస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వగా, సోమవారం చర్చల్లో ప్రభుత్వం పక్షాన 10 సంవత్సరాల్లో చెల్లిస్తామని ప్రతిపాదించగా, తాము ఒప్పుకోనందున చివరకు మొత్తం పీఆర్సీ, రెండు డీఏ, అరియర్స్ కలిపి సుమారు రూ.7370 కోట్లను పదహారు వాయిదాలలో జనవరి-2024 నుంచి నాలుగు సంవత్సరాల్లో చెల్లిస్తామని ఇరువురం అంగీకరించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర విభజన(02-06-2014) నాటికి కాంట్రాక్టు ఉద్యోగులుగా ఐదు సంవత్సారాలు సర్వీస్ పూర్తయి నేటికి ఆన్ రోల్‌లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులందరిని క్రమబద్ధీకరిస్తూ 7వ తేదీ కేబినెట్‌లో నిర్ణయం తీసుకుని, త్వరలో డిపాంటు వారిగా గైడ్‌లెన్స్ ఇచ్చి క్రమబద్దీకరణ ఉత్తర్వులు ఇస్తారన్నారు. దీనివలన సుమారు 7 వేలు మందికిపైగా లబ్ది పొందే అవకాశం ఉందని వెల్లడిం చారు. స్పేషల్ పేలు ఇచ్చేందుకు అంగీకరించారని, 12 పీఆర్సీ కమిషనర్‌ను నియమిస్తూ 7వ తేదీ కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటారని, సీపీఎస్‌పై అందరికీ ఆమోద యోగ్యమైన

విధంగా స్పష్టత ఇస్తూ ఈ నెల 7న జరుగుతున్న క్యాబినెట్‌లో చర్చించి మెరుగైన పింఛను విధానం ప్రకటిస్తామని తెలిపారన్నారు. వైద్యవిధాన పరిషత్ ఉద్యోగుల జీతాలు 010 పద్దు కింద చెల్లిస్తామని అంగీకరించారని చెప్పారు. అలాగే 62 సంవత్సరాలు పెంపుదలపై గురుకులాలు, యూనివర్సిటీలు, సొసైటీలకు పెంపుదలకు అంగీకరించారని, కానీ సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ ఉన్నందున దానిపై క్లీరెన్స్ వచ్చిన వెంటనే 60 నుంచి 62 సంవత్సరాలకు పెంపుదల చేస్తామని అంగీకరిం చారని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న వీఆర్‌ఏలకు చెల్లించాల్సిన డీఏను కూడా ఇచ్చేందుకు మంత్రి వర్గ ఉపసంఘం సానుకూల నిర్ణయం తెలిపారన్నారు. మహిళా ఉద్యోగులకు ఇస్తున్న 180 రోజుల మెటర్నటీ లీవులను ఆన్ డ్యూటీగా పరిగణిస్తా మని, సీపీఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని అంగీకరించారన్నారు. ముందుగా నిర్ణయించిన మేరకు ఈ నెల 8వ తేదీ గుంటూరులో నాలుగవ ప్రాంతీయ సదస్సు ఏర్పాటు రోజున అన్ని జిల్లాల చైర్మన్‌లు, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఉద్యమంపై నిర్ణయం తీసుకుంటామని, సదస్సుకు గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు కనపర్తి సంగీతరావు, పీఏ కిరణ్ కుమార్, రాష్ట్ర నాయకులు మల్లేశ్వరరావు, సాంబశివరావు, శ్రీనివాస్ జ్యోతి, అనుపమ, ప్రవీణ్ పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కార్మికులు సామూహిక సెలవు

విశాలాంధ్ర-గుంటూరు : మున్సిపల్ కార్మికులు ఈ నెల 8న సామూహిక సెలవులోకి వెళ్ళనున్నట్లు ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఈదులమూడి మధు బాబు తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ డీసీ-2ను కలిసి వినతిపత్రం అందజేశారు. మధుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇస్తానని హామీ ఇచ్చారని, అధికారం చేపట్టాక ఆ హామీలను తుంగలో తొక్కారన్నారు. అందుకు నిరసనగా ఈ నెల 8న ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో గుంటూరు రెవెన్యూ కల్యాణ మండపంలో జరగబోయే ప్రాంతీయ సదస్సులో కార్మికులందరూ పాల్గొని తమ నిరసన తెలపాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ముందుగానే తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ రాయపూడి కోటి బాబు, కోటి, చిన్న బాబు, వెంకటేశ్వర్లు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మలేరియా మాసోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఈమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆషా దినోత్సవం సందర్భంగా మలేరియా మాసోత్సవ ర్యాలీని మండల వైద్యాధికారులు డాక్టర్ ఎం.ఇన్నారావు, డాక్టర్ ఎం.కృష్ణవేణి ప్రారంభించారు. నీటి నిల్వలు నివారించండి-దోమల వ్యాప్తిని అరికట్టండి, దోమలు ప్రజారోగ్యానికి-ప్రథమ శత్రువులు, దోమతెరలు వాడండి-దోమకాటు నివారించండి అనే నినాదాలతో ఈమని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి విజయభాస్కర్, పీహెచ్‌ఎన్ వందనాదేవి, సూపర్‌వైజర్ వీరయ్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన దొంతిరెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి-తాడేపల్లి పరిధిలోని మహానాడు, కృష్ణ నగర్ ప్రాంతాల్లో త్రాగునీరు సమస్య ఉన్నందున మంచినీరు అందించాలని, అందరికి ఇళ్ళ పదకంలో లబ్ధిదారులకు సమస్యలు ఉన్నాయని పరిష్కారం చేయాలని, డ్రైనేజీ, శానిటేషన్ పర్యవేక్షణ లేదని, బకింహంగ్ కెనాల్ బ్రిడ్జిపై ట్రాఫిక్ రద్దీగా ఉండటంతో క్రొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రయత్నం చేయాలని, తాడేపల్లి హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రామకృష్ణా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోరె బాబు, దర్శి విజయశ్రీ, కాటాబతుని నిర్మల, కల్యాణ్, ఏలిష, సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

చంద్ర రాజేశ్వరరావుకు రామకృష్ణ నివాళి

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ ఉద్యమ అగ్ర నాయకులు, భూ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి సందర్భంగా గుంటూరు సీపీఐ కార్యాలయంలో సీఆర్ చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట మాల్యాద్రి, చిన్ని తిరుపతయ్య, షేక్ వలి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీఆర్ ఆశయాలు కొనసాగిస్తాం..

విశాలాంధ్ర-మంగళగిరి : కామ్రేడ్ చంద్ర రాజే శ్వరరావు ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ మంగళగిరి నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి దగ్గర ఉన్న అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి 109వ జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్ సీపీఐ జాతీయ కార్యదర్శిగా పనిచేశారన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళినందుకు రాజేశ్వరరావును 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' అవార్డుతో సోవియట్ యూనియన్, 'ఆర్డర్ ఆఫ్ డెమిట్రోవ్' అవార్డుతో బల్గేరియా, అలాగే చెకోస్లోవేకియా, మంగోలియా దేశాలు అవార్డులతో సత్కరించాయన్నారు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. తనకున్న వేలాది ఎకరాలు భూమిని పేదలకు పంచారన్నారు. దేశంలో, రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు సాగుభూమి నివేశనస్థలాలు పంచారని, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ హరిజన, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్ళేవారని, ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యాచరణగా ముందుకు సాగాలని కోరుకునే వారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, పంతగాని మరియదాసు, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవన గమనాన్ని నిర్దేశించగల శక్తి క్రీడలదే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్య తర్వాత మన జీవన గమనాన్ని నిర్దేశించగల శక్తి ఒక్క క్రీడలకు మాత్రమే ఉందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. క్రమశిక్షణ, క్రమబద్ధమైన జీవనానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. అందుకే రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ క్రీడారంగం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 3, 4 తేదీలలో బీఆర్ స్టేడియంలో జరిగిన 'ఓపెన్ స్టేట్ లెవల్ ఛాంపియన్‌షిప్ స్కేటింగ్ పోటీలలో ఇన్నర్ రింగ్ రోడ్డులోని ఆర్కే స్కేటింగ్ రింక్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి పలు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం బృందావన్ గార్డెన్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అప్పిరెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అప్పిరెడ్డి మాట్లాడుతూ ఆటలో గెలవడానికి ఎలా అయితే ఆఖరి నిమిషం వరకు పోటీ పడతారో... జీవితంలో కూడా లక్ష్యాన్ని సాధించే విషయంలో అంతే పట్టుదలగా శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), మోతుకూరి వెంకటరత్నం, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, స్కేటింగ్ కోచ్ షేక్ ఖాజా, పార్టీ నేతలు అరవ తిమ్మరాజు, రెడ్డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన బత్తుల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వట్టిచెరుకూరు మండలంలో మంగళవారం ట్రాక్టర్ బోల్తా ప్రమాదంలో గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, కొండేపాడు గ్రామానికి చెందిన వారు మరణించిన వారి కుటుంబాలను గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ (జీజీహెచ్ మెడికల్)జిల్లా అధ్యక్షులు మద్దు ప్రేమ్ జ్యోతి బాబులు బుధవారం పరామర్శించారు. కొండేపాడు గ్రామానికి వెళ్ళి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదాసు భాగ్యారావు తదితరులు ఉన్నారు.

14న విజ్ఞాన్స్ వర్సిటీలో అంతర్జాతీయ వర్క్‌షాప్

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఈ నెల 14న అంతర్జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహిస్తు న్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్, ఐఐఐటీ అలహాబాద్ మాజీ డైరక్టర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్క్‌షాప్‌కు సంబంధించిన గోడ పత్రికలను వైస్ చాన్సలర్ విడుదల చేసారు. యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలోని ఈసీఈ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో 'వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ అండ్ యాంటినా టెక్నాలజీస్ ఫర్ స్పేస్, ఏయిర్ అండ్ గ్రౌండ్ అప్లికేషన్స్' అనే అంశంపై అంతర్జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూఎస్‌ఏలోని రావూస్ కన్సల్టంట్స్ ప్రెసిడెంట్, సీఈవో, ఐఈఈఈ లైఫ్ ఫెల్లో డాక్టర్ సుధాకర్‌రావ్, యూఎస్‌ఏలోని నాసా/జేపీఎల్ సీనియర్ ఇంజినీర్ డాక్టర్ నాసెర్ చహత్, బెంగళూరులోని క్వాడ్‌జెన్ వైర్‌లెస్ ప్రెసిడెంట్, సీఈవో సీఎస్ రావ్, తైవాన్‌లోని ఫెంగ్ చియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చో-యెన్-డెస్‌మోండ్, ఇస్తాంబుల్ అట్లాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.సెవ్గి, యూఎస్‌ఏలోని నాసా/జేపీల్ యాంటీనా ఇంజినీర్ డాక్టర్ గౌరాంగి గుప్త, పులివెందుల జేఎన్‌టీయూఏలోని ఈసీఈ హెడ్ ప్రొఫెసర్ రమణా రెడ్డి హాజరవుతున్నారని తెలియజేసారు. గోడ పత్రికల విడుదల కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ గారి కోర్టు, విజయవాడలో
F.A No. 364/2022 in CC No. 102/2018
(గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరమ్ గుంటూరు వారి ఫైలు)

బిట్వీన్ :
ముఖ్య కార్యనిర్వహణాధికారి, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సంయుక్త మ్యాన్షన్, బ్రహ్మంగారి మఠం వీధి, నాయుడుపేట, గుంటూరు. ...అప్పిలెంట్/అపోజిట్ పార్టీ
మరియు
మెస్సర్స్ లాంగ్ లివ్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, రి.బై. ఇట్స్ ప్రొప్రైటర్ కొలగాని రామారావు (లైట్)మరియు 4 ఇతరులు ...రెస్పాండెంట్స్/కంప్లైనెంట్స్

టు:
ఆర్-2: కొలగాని సాంబ్రాజ్యం, భర్త. లేటు కొలగాని రామారావు.
ఆర్-3:కొలగాని శ్వేతా నాయుడు, తండ్రి. లేటు కొలగాని రామారావు.
ఆర్-4:కొలగాని షాలినీ నాయుడు, తండ్రి. లేటు కొలగాని రామారావు.
ఆర్-5:కొలగాని కౌశల్ కుమార్, తండ్రి.లేటు కొలగాని రామారావు.(ఆర్-4 & ఆర్-5 మైనర్లు అయినందున రి.బై గార్డియన్ తల్లి కొలగాని సాంబ్రాజ్యం) అందరి నివాసం డోర్.నెం. 11-6-64, రాజాగారితోట, 1వ లైను, గుంటూరు సిటీ & జిల్లా.

పైనెంబరు ఎఫ్.ఎ.లో 2 నుంచి 5 రెస్పాండెంట్స్ అయిన మీకు ప్రైవేట్ కమీషన్/శ్రీకోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈపేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పైకోర్టు/స్టేట్‌కమీషన్ వారు ఆర్డరువేస్తూ ది.27-06-2023కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥10-30 ని॥లకు మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల అక్షేపణలు తెలుపు కోవలెను. లేనియెడల సదరు అప్పీలును మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.27-06-2023

కొల్లా శరత్ బాబు,
అప్పిలెంట్ తరపు న్యాయవాది, గుంటూరు.సెల్: 9441077420

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, అరండల్‌పేట 16/3వ లైను, డోరు నెం.6-16-4రు కాపురస్తులు దేవినేని గోపి గారి కుమారుడు దేవినేని సాయి హర్షవర్ధన్ (సెల్ : 98491 08888) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **S265 9949** ఒరిజినల్‌ను ది.20-04-2023న గుంటూరు బస్టాండ్ నుండి పాత గుంటూరు, బాలాజీనగర్ 9వ లైనులోని నా బంధువుల ఇంటికి బైకుపై వెళ్లుచుండగా పోయినది. ఎవరికైనా నా పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

తోట సంగమేశ్వరరావు, S/o. సాంబయ్య, డోర్ నెంబర్. 25-22-174, కొండా వెంకటప్పయ్య కాలనీ నివాసి అయిన నా యొక్క ఆస్తి తాలూకు ఒరిజినల్ విక్రయ దస్తావేజులు ది.06-06-2023 ఉదయం 11 గంటల ప్రాంతంలో గుంటూరు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద పోయినవి. నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నెంబర్లతో కూడిన 2172/2003(లింకు డాక్యుమెంట్), 1703/2012 ఇంతకు ముందు చూపిన లింక్ డాక్యుమెంట్ తాలూకు (నా పేరిట డాక్యుమెంట్) ఈ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల దయఉంచి పై తెలిపిన అడ్రస్‌లో గానీ సెల్: 99519 66669లో గానీ తెలియపరచగల మనవి.

తోట సంగమేశ్వరరావు
న్యాయవాది, గుంటూరు

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం, మునగపాడు గ్రామం, డోరు నెం.2-38 నివాసి కొమెరపూడి షేక్ మీరావలి (సెల్: 9494663128) భర్త: కొమెరపూడి షేక్ మీరావలి అను నేను తెలియజేయునది. నా తండ్రి (లేటు) షేక్ హుస్సేన్ గారి పేరిటకు ఫిరంగిపురం ఎస్ఆర్‌ఓలో రిజిష్టరైన విక్రయ దస్తావేజు నెం.1052/1984 ఒరిజినల్‌ను ది.26-05-2023న మునగపాడు నుండి ఫిరంగిపురంకు ఆటోలో వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

CHANGE OF NAME

I, **MOHAMMED AIJAS** (Old Name) S/o. **MOHAMMAD KHALEEL**, R/o. D.No.18-25-1, Mekala Vari Street, Anandapeta, Ponnur Road, Guntur - 522003, Guntur District, Andhra Pradesh, have changed my name to **MOHAMMAD EJAS**. Hereafter my name is known as **MOHAMMAD EJAS**.

CHANGE OF NAME

I, **SHAIK ABDUL RAJACK** (Old Name) S/o. **SHAIK KHADAR BASHA**, R/o. D.No.15-8-192, 3rd Line, Zakir Hussain Nagar, Old Guntur, Guntur - 522001, Guntur District, Andhra Pradesh, have changed my name to **SHAIK ABDUL RAZACK**. Hereafter my name is known as **SHAIK ABDUL RAZACK**.

CHANGE OF NAME

I, **MOHAMAD MAAZ** (Old Name) S/o. **SHAIK ABDUL RAZACK**, R/o. D.No.15-8-192, 3rd Line, Zakir Hussain Nagar, Old Guntur, Guntur - 522001, Guntur District, Andhra Pradesh, have changed my name to **SHAIK MOHAMMAD MAAZ**. Hereafter my name is known as **SHAIK MOHAMMAD MAAZ**.

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం, శలపాడు గ్రామం, చేబ్రోలు మండలము, గుంటూరు జిల్లా

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, శలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానమునకు చెందిన పనికి గాను రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ది.07-06-2023 నుండి ది.18-06-2023 వరకు టెండరు షెడ్యూల్స్ కొరకు దరకాస్తులు స్వీకరించబడును. టెండరు షెడ్యూల్స్ కొరకు ది.19-06-2023 నుండి ది.20-06-2023 వరకు మా కార్యాలయము నందు సంప్రదించవలెను. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ గాని,నగదు చెల్లించిన రశీదుగాని జతపరచవలెను. పూర్తిచేసిన టెండర్లు ది.21-06-2023న ఉ॥గం॥12-00ల లోపు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం॥4-00లకు మాకార్యాలయము నందు కార్యనిర్వాహణాధికారి గారిచే సీలువేసిన టెండర్లు తెరవబడును. ఇతర వివరముల కొరకు మా కార్యాలయము పనిదినములలో సంప్రదించవచ్చును.

వ.నెం.	పనివివరము	అంచనా విలువ రూ.	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలుఖరీదు	పనిపూర్తి చేయు కాలము
1	సిమెంటు విగ్రహాలు ఏర్పాటు చేయుట	2,10,000/-	2,100/-	300/-	2 నెలలు

స్థలము : శలపాడు
తేది : 06-06-2023.

ఇట్లు
కార్యనిర్వాహణాధికారి

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

రైతు సమ్మేళనం కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో మాచవరం, రొంపిచర్ల, సంతగుడిపాడు గ్రామాలలో మంగళవారం సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13,14,15 తేదీలలో నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం జరుగుతుందని, రైతు సంఘం రాష్ట్ర నాయకులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొంటారని అన్నారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు అచ్యుత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అమ్మవారికి బిందె తీర్థం

విశాలాంధ్ర-దుర్గి: నిదానంపాడులో వేంచేసియున్న అడిగొప్పల శ్రీలక్ష్మీ అమ్మవారికి మంగళవారం ఉదయం మంగళ వాయిద్యాల నడుమ అర్చకస్వాములు విజయకుమార్ నేతృ త్వంలో బిందె తీర్థం నిర్వహించారు. భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో విప్పర్లపల్లి గ్రామంలో గల ఏరువాక విఘ్నే శ్వర ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అందంగా అలంకరించి విశేష, సహస్రనామ, కుంకుమార్చన, అలంకరణ పూజలు జరిగాయి. ఆలయపూజారి చతుర్వేదుల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడు కలు జరిగాయి. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. రాత్రి వేళల్లో ఆలయ ఆవరణలో భజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోండ్రు జ్యోతికి చేయూత

విశాలాంధ్ర-వినుకొండ: ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూప్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని కోండ్రు జ్యోతికి అభినందనలు తెలిపారు. వినుకొండ సీతయ్య నగర్‌కు చెందిన కోండ్రు శేఖర్, దీనమ్మల మూడవ కుమార్తె జ్యోతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీలో జిల్లా స్థాయిలో టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా వినుకొండకు చెందిన ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్ బ్యూలా దంపతులు ఆమెను అభినందించారు, జ్యోతి నీట్ కోచింగ్ కోసం ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. విషయం తెలుసుకున్న గుడివాడకు చెందిన పాస్టర్ పిళ్ళా వెంకటరత్నం అరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. విద్యలో ఎంతో ప్రతిభావంతురాలైన జ్యోతి తన లక్ష్యం అయిన డాక్టర్ కోర్సు పూర్తి చేయాలని పేద కుటుంబమైన ఆమెకు ఎవరైనా సహాయం అందించాలని జెస్టిస్ కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆల్ఫ్రెడ్, పాస్టర్ నతానియేల్, వసంతకుమారి, యెషయా, నాగమణి, ఒంగోలు జ్యోతి, టీచర్ సుజని, జెస్సీ, జేసన్, రైనీ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతలో అనురాధకు గోల్డ్‌మెడల్

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోన కాశిపాడు గ్రామానికి చెంది చెంది మల్లెల అనురాధ భగవద్గీతలో 18 అధ్యాయాలలో చూడకుండా కంఠస్థ పరీక్షలలో తొలి మహిళగా మైసూర్‌లోని గణపతి సచ్చినంద స్వామి ఆశ్రమంలో ఉత్తీర్ణులైన గోల్డ్ మెడలు సాధించిన అనురాధకు కాసిపాడు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఆమెను మల్లెల చలపతిరావు, సర్పంచి సాంబశివరావు, మల్లెల మోహనరావు, మధుబాబు, శివ సత్యనారాయణ, జమ్మిచెట్టు శివయ్య తదితరులు అభినందించారు.

హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. మంగళవారం రైల్వే స్టేషన్ సమీపంలో వాహనా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనా రాయణ మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు తలకు గాయమై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. 10 కేసులు హెల్మెట్ లేని వాహనదారులకు కేసు నమోదు చేశామని ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైటర్ రోశయ్య, పీసీ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల విలువైన గడ్డివాము దగ్ధం

విశాలాంధ్ర-మంగళగిరి : నగర పరిధిలోని ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్ దగ్గర ఆత్మకూరు వెళ్లే దారిలో కుర్రా బాబు అనే వ్యక్తికి సంబంధించిన 12 ఎకరాల గడ్డివాము సోమవారం అర్ధరాత్రి 2.30 గంటలకు మంటలు రావడంతో స్థానికులు ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ వచ్చి తగలబడుతున్న గడ్డివాము మంటలు కొంతమేరకు ఆర్పారు. ఉదయం కూడా కొద్దిగా మంటలు వస్తుంటే ఫైర్ ఇంజన్ వచ్చి పూర్తిగా మంటలను అదుపు చేశారు. గడ్డివాము నష్టం సుమారుగా రూ.2లక్షలు వరకు ఉంటుందని అంచనా. కుర్రా బాబు తనకున్న గేదెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన జీవనాధారం పోయిందని లబోదిబోమంటున్నారు.

చంద్ర రాజేశ్వరరావుకు ఘన నివాళి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చంద్ర రాజేశ్వరరావు, ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ చిలకలూరిపేట నియోజకవర్గ కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ అన్నారు. మంగళవారం చిలకలూరిపేట మండలం కమ్మవారి పాలెం గ్రామంలో ఉన్న అమరజీవి చంద్ర రాజే శ్వరరావు విగ్రహానికి 109వ జయంతి సందర్భంగా నాయకులు పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగభైరు రామ సుబ్బాయమ్మ మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు సీపీఐ జాతీయ కార్యదర్శిగా పనిచేశారన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమా లను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళినందుకు రాజేశ్వరరావును 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' అవార్డుతో సోవియట్ యూనియన్, 'ఆర్డర్ ఆఫ్ డెమిట్రోవ్' అవార్డుతో బల్గేరియా, అలాగే చెకోస్లోవేకియా, మంగోలియా దేశాలు అవార్డులతో సత్కరించాయి అని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. తనకున్న వేలాది ఎకరాలు భూమిని పేద ప్రజలకు పంచారన్నారు. దేశంలో రాష్ట్రంలో లక్షలాదిమంది పేదలకు సాగుభూమి నివేశస్థలాలు పంచారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు మాట్లాడుతూ హరిజన, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్ళేవారని, ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యాచరణ ముందుకు సాగాలని కోరుకునేవారని తెలిపారు. ముందుగా విగ్రహ ప్రాంగణంలో ఉన్న సీపీఐ జండాను తాళ్లూరి బాబురావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మవారిపాలెం గ్రామ సీపీఐ కార్యదర్శి చంద్ర కొండలరావు, చిలకలూరిపేట పట్టణ సీపీఐ కార్యదర్శి పేలూరి రామారావు, సీపీఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్ సింగ్, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్ర రాజేశ్వరరావు జయంతి

విశాలాంధ్ర-దాచేపల్లి : కీర్తిశేషులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు, కామ్రేడ్ ప్రత్తిపాటి రోశయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. మంగళవారం దాచేపల్లి సీపీఐ మండల కార్యాల యంలో రాజేశ్వరరావు 109వ జయంతి, రోశయ్య 66వ జయంతి జరిగింది. రాజేశ్వరరావు చిత్రపటానికి తెలనాకుల సత్యనారాయణ రోశయ్య చిత్రపటానికి తమ్మిశెట్టి శ్రీరాములు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ రాజేశ్వరరావు సీపీఐకి 24 సంవత్సరాలు జాతీయ కార్యదర్శిగా పనిచేశారన్నారు. తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారని, తనకున్న వేలాది ఎకరాలు భూమిని పేద ప్రజలకు పంచారన్నారు. దేశంలో, రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు సాగుభూమి నివేశస్థలాలు పంచారన్నారు. అంటరానితనా నికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడార న్నారు. అలాగే కామ్రేడ్ ప్రతిపాటి రోశయ్య పల్నాడు ప్రాంతంలో అనేక గ్రామాలలో పేద ప్రజలకు నివేశన స్థలాలు పంపిణీ చేశారన్నారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా, సీపీఐ హోల్‌టైమర్‌గా, జర్నలిస్టుల జాతీయ కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రి కృష్ణారెడ్డి, వి.కోటిరెడ్డి, వేముల వెంకటరెడ్డి, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, పుట్ల కొండలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పూర్వ విద్యార్థులైన హైదరాబాదులోని పూజా కృష్ణ చిట్ ఫండ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, గార్లపాడు గ్రామానికి చెందిన దొప్పలపూడి కృష్ణ ప్రసాద్, అడుసుమల్లి గ్రామానికి చెందిన వారి సతీమణి దొప్పలపూడి నాగ రాజేశ్వరి, వారు చదువుకున్న కళాశాల అభివృద్ధి కార్యక్రమాలకు లక్ష రూపాయలు విరాళం బుధవారం అందించారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కళాశాల సత్యనారాయణ (రిటైర్డ్ ఎస్పీ) అవిశ్రాంత కృషి వలన దొప్పలపూడి కృష్ణ ప్రసాద్, దొప్పలపూడి నాగరాజేశ్వరి, ఎందరో పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకోవడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ లావు రత్తయ్య, ట్రెజరర్ లావు ఆది శేషయ్య, పాలకవర్గ సభ్యులు బండి చిన్న పున్నయ్య, నర్రా వీరయ్య, నర్రా బాలకృష్ణ, కళాశాల అభివృద్ధిలో పాలు పంచుకుంటున్న పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైసీపీ పాలనలో దళితులపై దాడులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరే షన్: వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై రోజురోజుకు దాడులు అధికమవుతూనే వున్నా యని జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్ బాబు అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. మైనర్ బాబు మాట్లా డుతూ కొండపి నియోజకవర్గంలో దళిత మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపారని, దళిత డాక్టర్ సుధాకర్ ఘటన, అలాగే దళితయువకుడు సుబ్రమణ్యం హత్య, దళితు లకు శిరోముండనం వంటి ఘటనలు దళితులపై నిత్యం జరుగుతూనే ఉన్నాయని అన్నారు. టిడిపి దళిత శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయస్వామిపై వైసీపీ మూకలు దౌర్జన్యంగా అతనిపై దాడిచేయడం, పోలీసులు అక్రమ అరెస్టు చేయడం వంటి ఘటనలు చూస్తుంటే దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రశ్నించే ప్రజాప్రతిని ధులపై దౌర్జన్యాలు చేసి అక్రమ కేసులు బనాయించి ఇలా ఎన్నాళ్ళు దళితులపై ఊచకోతలాంటి ఘటనలతో భయభ్రాంతులకు గురిచేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు గుడిమెట్ల దయారత్నం, ఎస్సి నాయకులు దాసరి రమణ, యనమల ప్రకాష్, గోన సాల్మన్ రాజు, లింగంగుంట్ల ఆదం తదితరులు పాల్గొన్నారు.

మోదీ యత్నాన్ని ఐక్యతతో తిప్పికొడదాం

విశాలాంధ్ర-గుంటూరు : విశాఖ ఉక్కు అమ్మాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని కార్మిక-కర్షక ఐక్యతతో తిప్పికొట్టాలని కార్మిక-కర్షక సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది. దీని కోసం జూన్, జులై నెలల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో అన్ని సంఘాలు, పార్టీలను కలుపుకుని సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో రాష్ట్ర రైతు సంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు నరసింగారావు, ఆదినారాయణ, రమణలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పోరాటాన్ని ప్రజా పోరాటంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజలు ఈ ప్రజా ఉద్యమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. 2023 సెప్టెంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే 'ప్రజా బ్యాలెట్'లో విశాఖ స్టీల్‌ను అమ్మవద్దు అనే పోరాట కమిటీ పిలుపును సంపూర్ణంగా బలపర్చాలని కోరారు. దీనికి రైతు సంఘాల సమావేశం సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, డాక్టర్ కొల్లా రాజమోహన్, కర్ణాటక రాజ్య రైతు సంఘ గౌరవాధ్యక్షులు చామరస పాటిల్, అధ్యక్షులు నాగేంద్ర, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, ఏపీ రైతు సంఘం నాయకులు కేశవరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక గంటలమ్మచెట్టు వీధిలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం 161వ వార్షిక, ప్రతిష్ట మహోత్సవం దేవస్థాన పాలకవర్గ అధ్యక్షులు కొత్తూరి వెంకట నర సింహారావు, కార్యదర్శి తెల్లాకుల లక్ష్మీ గురు ప్రసాద్, కోశాధికారి పెనుగొండ వెంకట శ్రీని వాసరావుల ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా జరిగింది. ఈ నేపథ్యంలో 11వేల బిందెలతో అమ్మవారి తలనిండా నీళ్ళతో ఘటాభిషేకం చేశారు. విపరీతమైన ఎండలు రాకుండా ఉండేందుకు... సరైన సమయంలో వర్షాలు కురవాలని... పంటలు బాగా పండాలని... వ్యాపారాలు బాగా ఉండాలని అమ్మవారిని శాంతింపజేస్తూ పంచభూతాలన్నీ సమపాళ్ళలో నడవాలని కోరుతూ ఘటాభిషేకం నిర్వహించినట్లు ఆలయ కోశాధికారి పెనుగొండ వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. నవదుర్గలతో పూజలు కూడా చేశారని, అలాగే 18 రకాల అభిషేకాలు చేసినట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా సుమారు 108 మంది మహిళలతో కుంభాభిషేకం నిర్వహించారు. కమిటీ మెంబర్ విష్ణు ఆధ్వర్యంలో 2000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

సోషల్ మీడియా పోస్టులకే భయమా...

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసే అరాచకాలను ఖండిస్తూ, సోషల్ మీడియా వేదికగా చేసే పోస్టును సాకుగా చూపుతూ పులివెందుల నుండి వచ్చిన వ్యక్తులు రౌడీల్లా ప్రవర్తించి, ఇంట్లో వాళ్ళ ఫోన్లు లాక్కొని, వారిని భయభ్రాంతులకు గురిచేసి పోలీసులమని చెప్పి తీసు కెళ్ళటాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని), జిల్లా తెలుగు యవత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ అన్నారు. ట్విట్టర్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టు పెట్టాడంటూ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడు కరణం ప్రభాకర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ కారులో ప్రభాకర్‌ను తీసు కెళ్లడంతో వాళ్ళు పోలీసులా..? కాదా..? అనే ఆందోళనలో ఉన్న కుటుంబసభ్యులను వారు పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. పార్టీ, తాను అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా పోస్టులకే భయ పడుతున్న పులివెందుల పిల్లి భయపెడుతోందని ఎద్దేవా చేశారు. సుప్రీమ్ కోర్ట్ మార్గద ర్శాల ప్రకారం సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టిన వాళ్ళని అరెస్ట్ చేయకూడదు అని ఉన్న ఇలా చేయటం దారుణమన్నారు. దీనిపై పోలీసులు స్పందించి అతన్ని ఆచూకీ తెలిపి వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

అన్నవితరణ ప్రారంభించిన ఎమ్మెల్యే ముస్తఫా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు లాడ్జిసెంటర్ బ్రహ్మం గారి వీధిలో వేంచేసి యున్న జగద్గురు శ్రీ మద్విరాజ్ పోతు తూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం నందు ధ్వజస్తంభం, ఉప దేవాలయాలు, ఆలయ శిఖర మహోత్సవానికి గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం అన్నవితరణను ప్రారంబించి భక్తులకు అన్నప్రసాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కడియాల సుబ్బారావు, ఉమ్మడోజు నాగేశ్వరాచారి, సిద్ధి సాంబశివరావు, ముత్తోజు బాలబ్రహ్మం, ఈశ్వరాచారి, సున్నం మల్లిఖార్జునరావు, ఆలయ కమిటీ సభ్యులు, వైసీపీ నాయకులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-పొన్నూరు : పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని, అందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటే బాధ్యత తీసుకోవాలని పొన్నూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సత్య కుమారి అన్నారు. మంగళవారం స్థానిక సివిల్ కోర్టు ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రకృతి సమతుల్యత లోపించకుండా మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నత్తల వర్ధన్, షేక్ బాజీ సాహెబ్, సీనియర్ న్యాయవాది ఎస్.కృష్ణ, న్యాయవాది గుమస్తాల సంఘం అధ్యక్షుడు పి.రామారావు, కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో కేఎల్‌యూకు 28వ ర్యాంకు

విశాలాంధ్ర-తాడేపల్లి : దేశంలోని అత్యుత్తమ ప్రమాణాలు పాటించే విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో అద్భుత విజయం సాధించడం పట్ల కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారథి వర్మ సంతృప్తి వ్యక్తం చేశారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్స్ 2023లో అత్యుత్తమ పనితీరును కనబరిచి నందుకుగాను ఈ ర్యాంకును కేంద్రం ప్రకటించిందని ఆయన తెలిపారు. కేఎల్ విశ్వవిద్యాలయం దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థలలో అద్భుతమైన 28వ ర్యాంక్‌ను సాధించిందన్నారు. తమ వర్సిటీలో విద్యార్థులు నాయకులుగా మారేందుకు అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలు, విలువలతో కూడిన సాధికారత సాధించేందుకు తాము, తమ అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నామని, ఈ ర్యాంకింగ్ తమ విద్యా విధానంపై నమ్మకాన్ని బలపరుస్తుందన్నారు. విజ్ఞానం, ఆవిష్కరణల సరిహద్దులను కొనసాగించడానికి తమను ఈ ర్యాంకింగ్స్ ప్రోత్సహిస్తుందన్నారు. నాణ్యమైన విద్యను అందించడం, పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో కేఎల్ విశ్వవిద్యాలయం అంకితభావాన్ని ఈ అద్భుతమైన విజయం ప్రతిబింబిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్స్-2023లో అద్భుతమైన విజయాల పరంపరను కొనసాగిస్తున్నందుకు తమకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు.
సమాజ పురోగతికి దోహదపడే పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. కేఎల్ విశ్వవిద్యాల యంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు సుసంపన్న మైన విద్యా అనుభవాన్ని అందించడానికి దాని విద్యాపర మైన సమర్పణలు, పరిశోధన సామర్థ్యాలు, పరిశ్రమ సహకారాలను మరింత మెరుగుపరచడానికి తాము నిరం తర కృషిని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ నర్సుల గొంతు నొక్కిన రాష్ట్ర ప్రభుత్వం

ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్వచ్ఛంధ ప్రసాద్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మంత్రి ఉప సంఘంతో ఉద్యోగ సంఘాల చర్చ కాంట్రాక్టు నర్సింగ్ ఉద్యోగుల గొంతు నొక్కేలా ఉందని ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం (ఎన్ఎస్ఎస్)రాష్ట్ర అధ్యక్షుడు స్వచ్ఛంద ప్రసాద్ విమర్శించారు. 2010 నుంచి ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్ట్ నర్సింగ్‌లో లేని నేపథ్యంలో జగనన్న మమ్మల్ని రెగ్యులర్ చేస్తాడని ఎన్నో ఆశలతో ఉన్న తమకు తీవ్ర అన్యాయం చేసేలా తీసుకున్న నిర్ణయం పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. 2014 జూన్ 2 ముందు 5 సంవత్సరాల సర్వీస్ ఉండాలనే నిబంధన వల్ల నర్సింగ్ విభాగంలో ఒక్క కాంట్రాక్టు ఉద్యోగి కూడా రెగ్యులర్ అవ్వడం జరగదని, దీంతో ఎన్నో ఆశలతో ఓటు వేసి గెలిపించుకున్న తమను నట్టేట ముంచారని నర్సులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నట్లు పేర్కొన్నారు. దాదాపు 10 వేల మంది నర్సింగ్ సిబ్బంది రెగ్యులర్ ఆశతో ఉంటే వారి ఆశలను బుగ్గిపాలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. కరోనాలో తమ ప్రాణాలు పణంగా పెట్టి రోగులను కాపాడిన నర్సులను మోసం చేయడం తగదని హెచ్చరించారు. తక్షణమే కాంట్రాక్టులో మగ్గిపోతున్న నర్సింగ్ అధికారులను, సీహెచ్ఓలను రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఒక వేళ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు నర్సులను రెగ్యులర్ చెయ్యకపోతే ఏపీ ఎన్ఎస్ఎస్, ఏపీ ఎన్ఎస్ఎఫ్ తీసుకునే కఠిన నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

టీడీపీ ఎమ్మెల్యేపై వైసీపీ దాడి దుర్మార్గం

విశాలాంధ్ర-అచ్చంపేట : తెలుగుదేశం పార్టీ కొండేపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామిపై వైసీపీ నాయకులు ప్రవర్తించిన తీరు, దాడి దుర్మార్గమని అచ్చంపేట మండల టీడీపీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం ఆవేదన వ్యక్తంచేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు చేయడం, దళితులను అవమానపరిచే విధంగా దళితులే టార్గెట్‌గా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. దళితులపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడమే కాకుండా దళిత ఎమ్మెల్యేపైనే దాడి చేసి బట్టలు చింపివేయడం దుర్మార్గం, ఆటవిక చర్య అని, .దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. దళితుల ఓట్లతో గెలిచి గద్దెనెక్కిన జగన్ ప్రభుత్వం దళితులకు చేస్తున్నటువంటి అన్యాయాలు, అక్రమాలను దళిత సంఘాలవారు, ప్రజా ప్రతినిధులు, దళిత సమాజమంతా గమనిస్తుంద న్నారు. త్వరలోనే ఓటు ద్వారానే వైసీపీ ప్రభుత్వానికి దళితులే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని, దళిత ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. ఎమ్మెల్యేకు అదనపు భద్రత కల్పించి దాడి చేసిన వైసీపీ రౌడీ మూకలపై వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అతిసారపై అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-రెంటచింతల: చిన్నారులకు వచ్చే అతిసార (డయేరియా) వ్యాధిపై అప్ర మత్తత అవసరమని రెంట చింతల ప్రభుత్వాసుపత్రి వైద్యులు ఎస్.కృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని గోలి, జెట్టిపాలెం గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో అతిసార పై అవగాహన కలిగించారు. ఐదేళ్ల లోపు చిన్నా రులకు విరేచనాలు అయితే సత్వరం వైద్య సిబ్బందిని సంప్రదించాల న్నారు. అతిసార నియంత్రణలో భాగంగా ఇంటింటికి తిరిగి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రం పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 17వరకు కొనసాగుతుందని వైద్యులు కృష్ణారెడ్డి వెల్లడించారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-మాచర్ల: నిర్దేశిత ధరలకు మించి పత్తి, మిర్చి విత్తనాలను డీలర్లు అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ జగదీశ్వరరెడ్డి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు విత్తన షాపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించి అధిక ధరలకు విత్తనాలను రైతులకు అమ్మితే డీలర్ల గుర్తింపును రద్దు చేయడానికి వెనుకాడేది లేదన్నారు. షాపులలో విత్తన రకాలు, వాటి ధరల పట్టిక తప్పనిసరి అన్నారు. విత్తనాలు విక్రయ సమయాలలో డీలర్లు ఫామ్-సి పత్రాలను షాపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు పంట పూర్తిగా తమ చేతికి వచ్చినంతవరకు వాటి బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా డీలర్లు విత్తనాల విక్రయాలకు పాల్పడితే వారి సమాచారాన్ని తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. తనిఖీలలో ఏవో కట్టా లక్ష్మారెడ్డి, ఎంపీఈఓ ప్రతాప్ తదితరులు ఉన్నారు.

చంద్ర ఆశయాల సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-క్రోసూరు: భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ చంద్ర రాజే శ్వరరావు ఆశయాలకను గుణంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, పెద్దకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునుకోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన క్రోసూరులో నాలుగురొడ్ల సెంటరులో ఆయన 109వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు యాదగిరి, రైతు సంఘ నాయకులు పెద్దబ్బాయి, పాండు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఎమ్మెల్యే పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : రాజధాని సీఆర్డీఏ పరిధిలోని కృష్ణాయపాలెం లేఔట్‌లో మంగళవారం ఎమ్మెల్యే ఆర్కే పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని సుమారు వెయ్యి మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ లబ్ధిదారుల అభ్యర్థన మేరకు ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తుందన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని జూలై 8వ తేదీ నుండి శంకు స్థాపన కార్యక్రమం ప్రారంభిస్తామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో సంక్రాంతి నాటికి గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు.

తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : కొలనుకొండ గ్రామానికి చెందిన షేక్ సుభాని, అన్నమ్మ అనే చిరు వ్యాపారులు తాము వ్యాపారం చేసుకోవడానికి తోపుడు బండ్లు అందచేయవలసిందిగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఎమ్మెల్యే ఆర్కేను కోరగా, వెంటనే స్పందించి ఆ చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను కొలనుకొండ గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. చిరు వ్యాపారులు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యే ఆర్కేకి ఎప్పుడు అండగా ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు.

బాధితులను పరామర్శించిన అహ్మద్ బేగ్

విశాలాంధ్ర-గుంటూరు : వట్టిచెరుకూరులో ట్రాక్టర్ బోల్తాపడి ఏడుగురు మృతిచెందగా 20 మంది గాయపడిన సంఘటన దురదృష్టకరమని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ ఛైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ అన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్సపొందుతున్న బాధితులను మంగళవారం ఆయన పరామర్శించారు. వైద్యులను కలసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బాధిత కుటుంబాలకు తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

పేదల బియ్యం పక్కదారి..!

- నాయకుల అండదండలు, అధికారుల సహకారం
- వర్గ విభేదాలతో గుట్టు రట్టు

విశాలాంధ్ర-రేపల్లె : పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం ప్రక్కదారి పడుతుంది. ముఖ్య నేత అండ దండలు, అధికారుల సహకారంతో రేషన్ మాఫియా అడ్డగోలు సంపాదనకు తెరలేపారు. అక్రమార్జనే ప్రధాన అజెండాగా మార్చుకున్న అధికార పార్టీ నేతల అను చరులు రేషన్ బియ్యం వ్యాపారాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నారు. అధికార పార్టీ పెద్దల అండదండలు ఉండటం. రెవిన్యూ, విజిలెన్స్, పోలీస్ అధికారులకు మామూళ్లు అందటంతో రేషన్ బియ్యం వ్యాపారం మూడు లారీలు, ఆరు కంటైనర్లుగా మారింది. ఉచిత పథకాలు, ప్రజాకర్షక వాగ్దానాలతో అధికారం చేపట్టిన ప్రభుత్వం వాటిని అమలు చేసేందుకు ఖాజానాలను గుల్ల చేసుకుంటుంటే, అక్రమార్కులు మాత్రం బియ్యం వ్యాపారంతో కోట్లు పోగేసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యంను ఎక్కువ మంది ప్రజలు తినటం లేదు. సంక్షేమ పథకాలకు రైస్ కార్డు అడగడంతో ఉచిత పథ కాలకు ఉపయోగించు కోవచ్చనే ఆలోచనతో చాలా మంది ప్రభుత్వం ఇస్తున్న బియ్యం కార్డులు పొందారు. బాపట్ల జిల్లా రేపల్లె మండలంలో 63 రేషన్ షాపులు ఉండగా వాటికి నెలకు సుమారు 400 టన్నుల రైస్ పంపిణీ జరుగుతుంది, పట్టణంలో 17 షాపులు ఉన్నాయి. నగరం మండలానికి 220టన్నుల బియ్యం, నిజాంపట్నం మండలానికి 258 టన్నులు, చెరుకుపల్లి మండలానికి 250 టన్నుల బియ్యం ప్రతి నెలా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నియోజకవర్గానికి ప్రతి నెల సుమారు 1400 టన్నులు సరఫరా చేస్తున్నారు.

అక్రమ రవాణా ఇలా

ఇంటింటికి ఎండియు వాహనాల ద్వారా రేషన్ బియ్యం అందించటం రేషన్ మాఫియాకు వరంలా మారింది. గతంలో డీలర్ వద్దకు వెళ్ళి తెచ్చుకునే వారు. అప్పుడు డీలర్ మాత్రమే మిగిలిన బియ్యంను అమ్ముకునే వాడు. సివిల్ సప్లయి శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేసేవారు. అయినా ఎంతో కొంత రేషన్ బియ్యం అక్రమ రవాణా జరిగేది. ఎండియు వాహనాలు పెట్టిన తరువాత రేషన్ బియ్యం అక్రమ రవాణాకు గేట్లు ఎత్తివేసినట్లు సాఫీగా సాగుతుంది. రేపల్లె టౌన్‌లో ఒక్కొక్క రేషన్ షాపు క్రింద సుమారు 600 మంది కార్డుదారులు ఉన్నారు. మూడు షాపులకు కలిపి ఒక ఎండియు వాహనాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలో 6 వాహనాలు, రూరల్ లో 9 వాహనాలు ప్రజలకు బియ్యం అందజేస్తున్నాయి. రేషన్ బియ్యం తినని వారు ఎండియు వాహనం ఆపరేటర్ల వద్ద కిలోకి రూ.10 తీసుకుని వేలి ముద్రలు వేస్తున్నారు. ఇలా సేకరించిన బియ్యంను, ఎండియు వాహన సిబ్బంది కిలో రూ.12 కు పట్టణంలోని 1వ వార్డులో ఉన్న 2వ నెంబర్ షాపుకు, 16వ వార్డులో ఉన్న 14వ నెంబర్ షాపుల డీలర్లకు విక్రయిస్తున్నారు. డీలర్లు కిలో రూ.16 చేసి బియ్యం వ్యాపారులకు విక్రయిస్తున్నారు. సదరు వ్యాపారులు వాటిని నియోజకవర్గంలోని రేపల్లె మండలం పేటేరులో ఉన్న రైస్ మిల్లుకు, నగరం మండల పరిధిలో పూడివాడ రైస్ మిల్లుకు, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాలలో వచ్చిన బియ్యంను చెరుకుపల్లి, పొన్నపల్లి, నడింపల్లి, కనగాలలో ఉన్న రైస్ మిల్లులకు కిలో రూ.20 విక్రయిస్తున్నారు. సదరు మిల్లర్లు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసినట్లు రికార్డులలో నమోదు చేసి ఈ బియ్యాన్ని మరలా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి కిలో రూ.38 విక్రయిస్తున్నారు. కొంతమంది మిల్లర్లు ఈ బియ్యంను పాలీష్ పట్టి బిపిటిలలో కలిపి వివిధ బ్రాండుల పేరుతో కిలో రూ. 60కు మార్కెట్లుకు తరలిస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం తరలింపుపై దాడులు చేయవలసిన రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు అప్పుడప్పుడు కేసులు నమోదు చేస్తూ తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

వర్గ విభేధాలతో గుట్టు రట్టు

స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొన్ని సామాజిక వర్గాలకు చెందిన నాయకుల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయి. నియోజకవర్గ ముఖ్య నేత ఒక సామాజిక వర్గానికి చెందిన ఆ నలుగురికే ప్రాధాన్యం ఇస్తారనే చర్చ గత కొంత కాలంగా వైసిపి వర్గాల్లో ఉంది. అదే సామాజిక వర్గంలో నాలుగు గ్రూపులు ఉండ టం, మిగిలిన సామాజిక వర్గాలకు ఆదాయ మార్గం చూపకుండా ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో తాము ఎన్ని విధాలుగా సహాయ సహ కారాలు అందిస్తున్న ముఖ్య నేత నిర్లక్ష్యానికి గురి అవుతున్నామనే అభద్రతా భావంతో ఉన్న పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకులు అసలు గుట్టును రట్టు చేశారు. నియోజకవర్గంలో పంపిణీ అవుతున్న 1400 టన్నుల రేషన్ బియ్యంలో సగానికి సగం మంది ఎండియు ఆపరేటర్లకు అమ్ముతున్నారు. ఇలా వచ్చిన సుమారు 700 టన్నుల రేషన్ బియ్యంను వివిధ మండలాలలో ఉన్న ముఖ్య నేత అనుచరులు కిలో 4 రూపాయల లాభం చూసుకుని బియ్యం వ్యాపారులకు విక్రయిస్తున్నారని చెప్పారు. ఈ లెక్కన 700 టన్నులకు నాలుగు రూపాయలు లాభం తో రూ. 28 లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని తెలిపారు. ఇందులో మండలానికి రూ. 2 లక్షల చొప్పున నాలుగు మండలాలకు కలిపి రూ. 8 లక్షలు ప్రతి నెల ముఖ్య నాయకునికి చెందిన వారికి అందించాలన్నారు. రేపల్లె టౌన్, రూరల్ సర్కిల్ కార్యాలయ అధికారులకు, రెవిన్యూ, విజిలెన్స్ అధికారులకు, నియోజకవర్గంలోని ఐదు పోలీస్ స్టేషన్లో ఉన్న ఎస్ హెచ్ ఓ లకు మామూళ్ళు చెల్లిస్తున్నట్లు బహిరంగంగా చర్చిస్తున్నారు. రవాణా సంబంధమైన ఇతర ఖర్చులు , చెల్లింపులు అన్ని పోను రేషన్ బియ్యం వ్యాపారులకు నెలకు సుమారు రూ. 10 లక్షల రూపాయల వరకు మిగులుతుందని వైసీపీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసలతో పేదలందరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అక్రమార్కులు మాత్రం కోట్లు కూడగతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సంఘటిత పోరాటాల ద్వారానే కార్మిక సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-అద్దంకి : సంఘటిత పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య అన్నారు. ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమ బోర్డు పునర్‌ప్రారంభించాలని, పెండింగ్ క్లైములు ఇవ్వాలని కోరుతూ ఈనెల 20న విజయవాడలో తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేసేందుకు కార్మికులను సన్నద్ధం చేసేందుకు మంగళ వారం పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు అద్దంకి నియోజకవర్గ ఏఐటీయూసీ కార్మికుల సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు జగన్ గ్రహణం పట్టిందన్నారు. జగన్ ప్రభుత్వం లేబర్ కమీషన్ ద్వారా సర్క్యులర్ 1214 జారీచేసి కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఎటువంటి సౌకర్యాలు లేకుండా ఆదేశాలు ఇచ్చారన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డులోని 1600కోట్ల డబ్బులను జగన్ ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకుందన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన ఇసుక పాలసీ అంటూ ఇసుక లేకుండా చేశారన్నారు. దీంతో పూటగడవక అప్పులపాలైన 32మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కార్మికుల ఉపాధిని దెబ్బకొట్టడానికి, సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేయడానికి కార్మికులకు వచ్చే క్లైయిములు ఆగిపోవడానికి కారణమైన జగన్ ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఈనెల 20న విజయవాడలో తలపెట్టిన మహాధర్నాకు కార్మిక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, సీపీఐ జిల్లా కార్యదర్శి తస్నీరు సింగరకొండ, అంగన్‌వాడి రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నలగడ్డ హెల్డా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్డి భాగ్యశ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ ముస్తఫా, ఏఐటీయూసీ అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి కెఎల్‌డి ప్రసాద్, ఆర్టీసి, భవన నిర్మాణ, రిక్షా వర్కర్స్, స్ట్రీట్ వెండర్స్ కార్మికులు పాల్గొన్నారు.

పంటకాల్వల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

విశాలాంధ్ర- బాపట్ల : జలవనరులు, పంటకాల్వలు అభివృద్ధికి సమగ్ర ప్రతి పాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా చెప్పారు. జలవనరులు, పంటకాల్వల నిర్వహణపై మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జలవనరులు సంరక్షణ, సమస్యల పరిష్కారానికి స్థిరమైన నిబంధనలతో శాశ్వత ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జూన్ 9 లేదా 10వ తేదీల్లో సాగర్ జలాలను ప్రభుత్వం విడుదల చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. సాగర్ జలాలు ప్రవేశించగానే జిల్లాలోని తాగునీటి చెరువులన్నింటిని పూర్తిగా నింపాలని కలెక్టరు తెలిపారు. సాగర్ కుడికాల్వ కింద 3.79లక్షల ఎకరాల భూములు సాగవుతున్నాయన్నారు. జిల్లాకు 67 టి.ఎమ్.సిల నీరు అవసరమని కలెక్టరు చెప్పారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముందస్తు ప్రణాళికలు చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. పంటకాల్వల పూడికతీత పనులు, తూటికాడ, గుర్రపుడెక్క తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామి పథకం అనుసంధానంతో 1,171 పనులు బాపట్ల జిల్లాలో చేపడుతున్నామని కలెక్టరు రంజిత్ బాషా చెప్పారు. రూ.61.70 కోట్లతో పనులు చేయడానికి ప్రభుత్వం ఆమోదించిందన్నారు. సామాజిక ప్రయోజనాల కొరకు జలవనరులు వినియోగానికి ముందస్తుగా పనులుచేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో 93 ఎత్తిపోతల పథకాలు నడుస్తుండగా 1.13 లక్షల ఎకరాల ఆయకట్టు భూములు సాగవుతున్నాయని వివరించారు. దిగువన ఉన్న ఆయకట్టు భూములన్నింటికి సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. సాగర్ జలాలు జిల్లాలోకి ప్రవేశించిన తరువాత కాల్వల మరమ్మతు పనులు ఎలా చేస్తారని అధికారులను ప్రశ్నించారు. వేసవికి ముందుగానే పనులు చేయాలని ఆయన సూచించారు. మేజర్ కాల్వలకు 14 మరమ్మతు పనులు మంజూరుకాగా నేటికి పనులు పూర్తిచేయకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంట కాల్వలలో గుర్రపుడెక్కా, తూటికాడ పూర్తిగా తొలగించాలని చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి చెప్పారు. కాల్వల ఎగువ ప్రాంతంలో కొందరు మోటార్లు ఉపయోగించి నీటిని దారిమళ్లిస్తున్నారని తెలిపారు. గత ఏడాది చీరాలలో 3 వేల ఎకరాల వరి నారుమళ్లు దెబ్బతిన్నాయన్నారు. దిగుబడి వచ్చే సమయానికి వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్. శ్రీధర్, డి.ఆర్.ఓ కె లక్ష్మీశివజ్యోతి, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, వ్యవసాయ, జలవనరులు, మురికి కాల్వల నిర్వహణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచండి

- ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర- బాపట్ల : పాత నేరస్తులపై నిఘా ఉంచాలని ఎస్పీ వకుల్‌జిందాల్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాల్‌లో మంగళవారం పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అర్జీలు, పనితీరు, కేసులు విచారణ ఎస్పీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దిశ కాల్స్, 112, 100 ఎమర్జెన్సీ నెంబర్ల నుండి వచ్చే కాల్స్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జేకేసి పిటిషన్ ల పట్ల వేగవంతంగా స్పందించాలన్నారు. ఫిర్యాదిదారుడి సమస్యను చట్టపరిధిలో నిర్ణీత గడువులోపు పరిష్కరించి సంబంధిత రిపోర్టును జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపించాలన్నారు. రౌడీలు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వారి ప్రవర్తన ఎలా ఉంది, వారు కొత్త వ్యక్తులను ఎవరినైనా కలుస్తున్నారా, ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉంటుందా వంటి సమాచారాన్ని సేకరించుకోవాలన్నారు. వారిని వారానికి ఒకసారి పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఏటువంటి నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. మన జిల్లాలో ఎక్కడ, ఎవరూ పేకాట, కోడిపందాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో పేకాట, కోడిపందాలు నిర్వహించిన వారిపై నిఘా ఉంచాలన్నారు. బాణసంచా మందు గుండు సామాగ్రి తయారీ కేంద్రాలకు, వాటిని నిల్వ ఉంచే గౌడములకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు ఉండాలన్నారు. ఇటీవల కాలంలో పరిమితికి మించి ఎక్కువ మందితో వెళుతున్న వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయన్నారు. రోజూ వారి కూలీలు ఎక్కువగా ఆటోలలో, ట్రాక్టర్‌లలో, ఇతర వాహనాలలో సామర్థ్యానికి మించి ఎక్కి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారన్నారు. ఏదైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే ప్రమాదతీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు.
నేర సమీక్షా సమావేశం ముగిసిన అనంతరం జిల్లాలో నేర ఛేదనలో, లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పి పి.మహేష్ , డిసిఆర్బి డిఎస్పి జి.లక్ష్మయ్య బాపట్ల, చీరాల, రేపల్లె డి.ఎస్.పిలు టి. వెంకటేశ్వర్లు, ఎస్. ప్రసాద్ రావు, టి.మురళీకృష్ణ , ఎస్సీ - ఎస్టీ సెల్ డిఎస్పి ఏ.వి రమణ, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎ. శ్రీనివాస్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ పి.బాల మురళీకృష్ణ తదితరులున్నారు.

భానుడి భగభగలు..

- ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి
- నిర్మానుష్యంగా రహదారులు

విశాలాంధ్ర-నిజాంపట్నం : రోహిణీ కార్తె ప్రజలకు దడ పుట్టిస్తోంది. గత వారం రోజులుగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మండే ఎండలతో వాతావరణం నిప్పుల కొలిమిగా మారింది. భానుడి భగభగలు జనాన్ని తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్నాయి.గత వారం రోజులుగా 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచే ప్రచండ భానుడు నిప్పులు చెరుగుతుండడంతో జనం ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. వాహనదారులు, జన సంచారం లేక రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం 5 గంటలు దాటినా వేడిగాలులు తగ్గకపోవడంతో ప్రజలు ఉక్కపోతతో ఆపసోపాలు పడుతున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉపాధి కూలీలు వేకువజామున పనులకు వెళ్లి త్వరగా పనులు ముగించుకుని ఇంటికి చేరుకుంటున్నారు.ఎండ ధాటికి గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం అల్లాడి పోతున్నారు. గాలి వేడిగా ఉండడం, తీవ్రంగా చెమటలు పట్టడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.వేసవి తాపాన్ని తట్టుకోలేక ఇళ్ళల్లో ప్రజలు ఏసీలను, కూలర్లను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని తప్పనిసరి పరిస్థితులలో వెళ్లాల్సి వస్తే తలకు టోపీ, గొడుగు, ముఖానికి మాస్క్ ధరించి వెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు.భానుడు ప్రతాపం రోజురోజుకు ఎక్కువ కావడంతో జనం ఇంటికే పరిమితమవుతున్నారు. మండల కేంద్రంలోని నిజాంపట్నం బస్టాండ్ సెంటర్, మెయిన్ బజార్ లలో జన సంచారం లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి.వేసవి తాపాన్ని తగ్గించుకునేందుకు ప్రజలు, పాదచారులు, వాహనదారులు శీతల పానీయాలను ఆశ్రయిస్తు వేసవి తాపాన్ని తీర్చుకుంటున్నారు.

దోమల వ్యాప్తిని అరికట్టండి

విశాలాంధ్ర-కొల్లూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళ వారం ఆశా దినోత్సవం సందర్భంగా, మలేరియా మాసోత్సవ ర్యాలీని వైద్యాధికారిణి డాక్టర్ ఎన్.సుష్మసుశాన్ ప్రారంభించారు. నీటి నిల్వలు నివారించండి-దోమల వ్యాప్తిని అరికట్టండి, దోమలు ప్రజా రోగ్యానికి ప్రథమ శత్రువులు, దోమ తెరలు వాడండి-దోమ కాటు నివారించండి అనే నినాదాలతో కొల్లూరు గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. తెనాలి ఇన్చార్జి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, సీహెచ్‌ఓలు సుబ్బారెడ్డి, విజయలక్ష్మి, సూపర్వైజర్స్ మేరీ, పుట్టగుంట శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- బాపట్ల టౌన్ : భారత రాజ్యాంగం స్త్రీలకు పురుషులతో సమానంగా హక్కులను కల్పిస్తే బిజెపి ప్రభుత్వం స్త్రీల పట్ల మనుధర్మ శాస్త్రాన్ని ఆపాదిస్తూ మహిళలను అన్ని రంగాలలో వేధించడం దురదృష్టకరమని బిఎస్పి జిల్లా నాయకులు గుదే రాజారావు, నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చర్ల వినయ్ రాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రెజ్లర్లకు మద్దతుగా బిజెపి ఎంపీ బ్రిజభూషణ్‌పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత్ బచావో అని నినాదాలు చేశారు. అదేవిధంగా భారతదేశానికి ఎన్నో పథకాలు సాధించిన మహిళ రేజర్లపై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన ఎంపీపై బిజెపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం సిగ్గుచేటన్నారు. బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా వార్షికోత్సవం

విశాలాంధ్ర- బాపట్ల రూరల్ : పట్టణంలోని సాయిబాబా ఆలయం 13వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రెజరీ లోల్ల ఇంద్ర మాట్లాడుతూ 2011లో ఏర్పాటుచేసిన ఆలయం 13 సంవత్సరాల నుంచి విశేషంగా అభివృద్ధి చెందుతూ ప్రతివారం స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు ప్రెసిడెంట్ హరిబాబు తెలిపారు. సెక్రెటరీ గొల్లపూడి కాశీ విశ్వనాథ్ భక్త బృందం మహిళలు పాల్గొన్నారు.

9న రేణుకాంబ అమ్మవారి వార్షికోత్సవం

విశాలాంధ్ర- యద్దనపూడి : మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో ఈనెల 9వ తేదిన జంపని వంశస్థుల కుల దేవత శ్రీశ్రీశ్రీ రేణుకాంబ అమ్మ వారి వార్షికోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు జంపని శ్రీనివాసరావు తెలిపారు.జంపని వంశస్థులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

ఎంపీడీఓ ప్రద్యుమ్న కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-పర్చూరు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వి.ప్రద్యుమ్న కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదీలలో ఎంపిడిఓ లక్ష్మీదేవి సంతమాగులూరుకు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న ప్రద్యుమ్న కుమార్‌ను జిల్లా అధికారులు పర్చూరుకు బదిలీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఆయనకు పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర- చీరాల : ఎన్నో సంవత్సరాలుగా ఒప్పంద ఉద్యోగులుగా వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న వారిని శాశ్వత ఉద్యోగులుగా నియమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈపురుపాలెంలో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తన పాదయాత్రలో హామీనిచ్చిన విధంగా మాట తప్పని, మడమ తిప్పని మన జగనన్న తన హామీని నెరవేర్చారని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, తమ బతుకులు మారలేదని కానీ జగనన్న ప్రభుత్వంలో మంత్రి వర్గ ఉపసంఘం, ఉద్యోగ సంఘాల సమావేశంలో తమను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. దీనికి జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన రావు, సుబ్బారావు, శేషకుమారి, శ్రీనివాస్, శ్రీనివాసరావు, కోటేశ్వరి,ఫార్మసిస్ట్ రజని, సుబ్బారావు, ప్రసాద్, నాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

బగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర- పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంను మంగళవారం కొందరు ప్రముఖులు సందర్శించారు.వారిలో ఏపీ అసెంబ్లీ మార్షల్ చీఫ్ ఏడుకొండల రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రభాకర మూర్తి వైజాగ్, వైసీపీ నాయకులు జూలకంటి బ్రహ్మ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి ఘన స్వాగతం పలికి అమ్మవారి చిత్ర పటాన్ని అందజేసి అమ్మవారి చరిత్ర ను వివరించారు.ఎంతో ఘన చరిత్ర కలిగి ఉన్న మహిమ గల బగలాముఖి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు.

గాలిలో ప్రయాణికుల భద్రత

విశాలాంధ్ర-చీరాల రూరల్ : కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాలకు, వీచిన ఈదురు గాలులకు పలు ప్రదేశాల్లో చెట్లు విరిగి పడటంతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బస్టాండ్ ప్రవేశ ద్వారం వద్ద విరిగిన పెద్ద చెట్టు కొమ్మ గాలిలో వేలాడుతున్నది. పార్సెల్ ఆఫీస్ వెనుక నున్న చెట్టు కొమ్మలు కూడా విరిగి వేలాడుతున్నాయి. డిపో మేనేజర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో జరిగిన ఘటనతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఏ ప్రమాదం జరుగక ముందే విరిగి గాలిలో వేలాడుతూ ఉన్న కొమ్మలను తొలగిస్తారనే ఆకాంక్షను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

కార్మికులకు జగన్ ప్రభుత్వం గ్రహణం

విశాలాంధ్ర- పిట్టలవానిపాలెం : రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు జగన్ ప్రభుత్వం గ్రహణం పట్టిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెల్డి భాగ్య శ్రీధర్ అన్నారు. మంగళవారం చందోలులో అయన మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ప్రారంభమైన సంక్షేమ బోర్డు అప్పటి పాలకులు రాష్ట్రంలో 22 లక్షల మందిని నమోదు చేసుకొని వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి 11 రకాల సౌకర్యాలు ఇచ్చారని చెప్పారు. సీఎం జగన్ ప్రభుత్వం లేబర్ కమిషనర్ ద్వారా సర్కులర్ నెంబర్ 12 14 జారీ చేసి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఎటువంటి సౌకర్యాలు ఇవ్వకండి అంటూ ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. నేటి నుండి ఇప్పటివరకు ఒక క్లైమ్ కూడా ఇవ్వలేదు రాష్ట్రంలో 32 వేల క్లైములు పెండింగ్లో ఉన్నాయని, సంక్షేమ బోర్డులోని డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు దాదాపు 1600 కోట్ల రూపాయలు వాడుకున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా పవర్ కార్పొరేషన్లకు ఎలా దారి మళ్లిస్తారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర కార్మిక సంఘాలు భవన నిర్మాణ కార్మికుల యూనియన్లు ఎన్నిసార్లు అడిగిన సరైన సమాధానం లేదన్నారు. జీవో నెంబర్ 17 ద్వారా వాడుకోమని అధికారులకు చెబుతున్నారని చెప్పారు. ఇటీవల కార్మిక సంఘం నాయకులు సమాచార హక్కు చట్టం ద్వారా మా బోర్డులో ఎంత సొమ్ము ఉన్నది అని అడిగితే కార్మిక శాఖ అధికారులే రూ.930 కోట్లు ఉన్నాయని వ్రాతపూర్వకముగా తెలిపారని చెప్పారు. అయితే పెండింగ్ క్లైములు ఎందుకు ఇవ్వరని నిలదీస్తే మాకు ముఖ్యమంత్రి ఇవద్దని చెప్పారంటూ సమాధానం ఇస్తున్నారన్నారు. మన ఉపాధిని దెబ్బ కొట్టడానికి మన సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేయడానికి మనకు వచ్చే క్లైములు ఆగిపోవడానికి కారణం ఈ జగన్ ప్రభుత్వం కావున ఈ ప్రభుత్వంపై పోరాడడానికి ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ సిద్ధపడిందని ఈ నెల 15వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించడానికి అలాగే జూన్ నెల 20వ తేదీన విజయవాడలో మహా ధర్నా నిర్వహించి ఈ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలని రాష్ట్ర సంఘం నిర్ణయించిందని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు వేలాదిగా పాల్గొని ఈ మహా ధర్నా జయప్రదం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, షేక్ జిలానీ, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధికి మెండుగా పథకాలు

- ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర- బాపట్ల : దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో మూడు చక్రాల మోటారు వాహనాల పంపిణీ కార్యక్రమం కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం జరిగింది. జిల్లాలోని 47 మంది దివ్యాంగులకు రూ.56.64లక్షలు విలువైన మూడు చక్రాల మోటారు వాహనాలను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, బాపట్ల, చీరాల శాసనసభ్యులు కోన రఘుపతి, కరణం బలరాం కృష్ణమూర్తి, ఏపీ డిఏఎస్‌సి ఏసి ఛైర్‌పర్సన్ కుమారి ముంతాజ్ పఠాన్, జిల్లా మేనేజర్ జి.అర్చన చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణిచేశారు. అర్హులైన దివ్యాంగులందరికి మూడు చక్రాల మోటారు వాహనాలను అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘపతి చెప్పారు. దివ్యాంగులకు విలువైన వాహనాలను ప్రభుత్వం వీరికి పూర్తిగా ఉచితంగా అందచేసినట్లు జిల్లా మేనేజర్ జి.అర్చన తెలిపారు. ఒక్కొక్క వాహనం విలువ రూ.1.20 లక్ష చొప్పున మొత్తం రూ.56,64 లక్షల విలువైన వాహనములను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 10న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- బల్లికురవ : మండల పరిధిలోని కొమ్మినేనివారిపాలెం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఈనెల 10వ తేదిన కిమ్స్ హాస్పిటల్స్ ఒంగోలు వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు కిమ్స్ వైద్య శిబిర సమన్వయకర్త తాళ్ళూరి రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వైద్య శిబిరం నందు కంటి లోపల శుక్లములు,పొరలు,సాధారణ వ్యాధులకు,గుండె సంబంధిత వ్యాధులకు, ఎముకలు, కీళ్ళు,నరముల, గ్యాస్ ట్రబుల్ సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు.కంటి లోపల శుక్లములు,పొరలు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్స్ నందు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు.ఈ అవకాశాన్ని కొమ్మినేనివారిపాలెం పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

తైక్వాండో విజేతలకు అభినందనలు



విశాలాంధ్ర-చీరాల రూరల్ : ఈ నెల రెండవ తేదీ నుండి నాలుగవ తేదీ వరకు విజయనగరం జిల్లా కొత్తవలసలో జరిగిన మూడవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో చీరాలలోని హంటర్స్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు, రెండు గోల్డ్, ఆరు సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్స్ సాధించారు. వీరిని స్థానిక ఎన్ జీ ఓ హోమ్ లో జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ ప్రభాకరరావు అభినందించారు. వీరికి కోచ్ గా వ్యవహరించిన జీ శాంతి వర ప్రసాద్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అవగాహన పెంచుకుని కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటేశ్వర రెడ్డి, ఝాన్సీరాణి,కల్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ, రూరల్ సీఐలకు ఎస్పీ అభినందన

విశాలాంధ్ర- బాపట్ల రూరల్ : జిల్లా ప్రధాన కేంద్రమైన బాపట్ల ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడుతూ, ఆకతాయిల ఆట కట్టిస్తూ, వివాదాలకు పాల్పడే రౌడీ షీటర్లపై నిఘా ఉంచి వారిలో మంచి ప్రవర్తన కల్పించి, పట్టణ, రూరల్ పరిసర ప్రాంతాలలో ఎక్కడ గంజాయి వాసన లేకుండా పూర్తిస్థాయిలో నిర్మూలించి, వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా నిత్యం పర్యవేక్షిస్తూ శాంతి భద్రతలను కాపాడుతున్న బాపట్ల పట్టణ సీఐ కృష్ణయ్య, రూరల్ సిఐలకి వేణుగోపాల్ రెడ్డిలను ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు.